A.Y = 2019 - 20

1-05R

THREE YEAR B.A. / B.Com. / B.Com. (Specialisation) / B.Sc. / B.Sc. (Home Science) B.Music / B.Dance / B.B.A. / B.A.(OL) DEGREE EXAMINATION, OCTOBER/NOVEMBER 2019

CHOICE BASED CREDIT SYSTEM

FIRST SEMESTER

**Part I(B) — Another Language - TELUGU**

**Paper I — OLD POETRY, MODERN POETRY, STORIES AND GRAMMER**

(*Revised Syllabus w.e.f. 2016-17*)

Time : 3 hours Max. Marks : 75

పార్ట్ – ఎ

ఈక్రిందివాటిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. అందులో 3 మరియు 4 ప్రశ్నలకు ఒకదానిలో ఒక్కొక్కటి చొప్పున తప్పనిసరిగా జవాబు వ్రాయవలెను :

(మార్కులు : 5 × 5 = 25)

1. గంగాదేవి అష్టవసువుల ఒడంబడికను వివరింపుము.

2. మూషిక మార్జాల సంవాదమును వివరింపుము.

3. ఈక్రిందివాటిలో ఒకదానికి సందర్భసహిత వ్యాఖ్యను వ్రాయండి.

   (ఎ) ఇట్లని పలుకంగ నీ కగునె. (బి) నమ్ముమిది నిక్కము కర్జము నీవెఱుంగవే.

4. ఈక్రిందివాటిలో ఒక దానికి సందర్భ సహిత వ్యాఖ్య వ్రాయండి:

   (ఎ) రాజద్రోహమంత - రాట్నములో ఉన్నదట.

   (బి) పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుట్టెను

5. "మాకొద్దీ తెల్లదొరతనం" పాఠ్యసారాంశమును వివరింపుము.

6. గత చరిత్ర సారాన్ని కవి విశ్లేషించిన తీరును విశదీకరించండి.

7. బిడ్డల కథలో విద్యాసాగర్ వృత్తాంతంను వివరింపుము.

8. చిన్ని ఆకలి జీవితాన్ని రచయిత వివరించిన విధమెట్టిది.

[P.T.O.]

Scanned by CamScanner

## పార్ట్ – బి

అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(మార్కులు : $5 \times 10 = 50$)

9. ఈక్రింది వానిలో ఒకదానికి సమగ్ర వ్యాఖ్యను వ్రాయండి : $(1 \times 10 = 10)$

(అ) అతుల తపంబునన్ వరుణుఁడన్మునిచే బహుపుణ్యకర్మ సం
స్థితిఁ బ్రభవింపఁగాఁబడిన దివ్యమునీంద్రుఁ డశేషలోక పూ
జితుఁడు వసిష్ఠుఁ డాశ్రమముఁ జేసి తపంబొనరించె బ్రహ్మ స
మ్మితుఁ డురు రత్నరాజిత సుమేరు మహీధర కందరంబునన్

లేదా

(ఆ) అరియెడ మిత్త్రభావ మొక యప్పుడు కార్యము పొంటెఁ గల్గిన
న్వైరవునఁ బాముఁ బట్టునెడ నిక్కము నమ్మక దానివాతికిం
గరము దొలంగఁ జేయు నరుకర్జము వట్టి చరించుటొప్పదే
పొరుగున నుండి నీకు హితముం దగఁ జేసెద నెప్పు షంచినన్

10. (అ) గంగా శంతనుల వృత్తాంతమును వివరింపుము. $(1 \times 10 = 10)$

లేదా

(ఆ) మీ పాఠ్యభాగం ఆధారంగా తిక్కనగారి కవితారీతులు తెలుపుము.

11. (అ) శ్రీశ్రీ దేశచరిత్రలోని శ్రామికుల జీవిత చిత్రణ వివరింపుము. $(1 \times 10 = 10)$

లేదా

(ఆ) తెల్లదొరలు భారతీయులకు చేసిన ద్రోహమెట్టిది? వివరింపుము.

12. (అ) చిన్నకుటుంబ పరిస్థితులను వివరింపుము. $(1 \times 10 = 10)$

లేదా

(ఆ) మానవసంబంధాలు ఏవిధంగా మాయమవుతున్నాయో, 'బిడ్డలు' కథ ఆధారంగా వివరించుము.

13. (అ) ఆదేశ సంధులను సోదాహరణముగా వివరించండి. $(1 \times 10 = 10)$

లేదా

(ఆ) (i) ఈక్రిందివాటికి విగ్రహ వాక్యాన్ని వ్రాసి సమాసాన్ని వ్రాయండి : $(2\frac{1}{2} \times 2 = 5)$

(a) ముఖారవిందము. (b) కోపాగ్ని.

(ii) ఈక్రింది తప్పులను సరిదిద్దండి. $(5 \times 1 = 5)$

(a) రుతువు. (b) బారతము. (c) ద్రౌపతి.

(d) బేదం. (e) సంతోసం.



Scanned by CamScanner

THREE YEAR B.A./ B.Com./B.Com. (SPECIALISATION) B.Sc./B.Sc. (Home Science)/ B.Music/B.Dance/B.A. (OL) DEGREE EXAMINATION — MARCH/APRIL 2019

CHOICE BASED CREDIT SYSTEM

SECOND SEMESTER

**Part I(B) — Another Language – Telugu**

**Paper I : OLD AND MODERN POETRY, STORIES AND NOVEL**

(Revised Syllabus w.e.f. 2016–17)

Time : 3 hours    Max. Marks : 75

**పార్ట్ – ఎ**

క్రింది వాటిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. అందులో 3,4 ప్రశ్నలకు ఒకదానిలో ఒక్కొక్కటి చొప్పున తప్పనిసరిగా జవాబివ్వండి. (5 × 5 = 25)

1. పాము, ఏనుగుల పూజా నిష్టను వివరింపుము.

2. సుభద్రను అత్తవారింటికి సాగనంపిన విధంను వివరింపుము.

3. క్రింది వానిలో ఒకదానికి సందర్భసహిత వ్యాఖ్య వ్రాయండి.

   (అ) వ్రత హాని యొనర్చు దురాత్ముడుండగన్

   (ఆ) ఒడలెల్ల కన్నులుగ జూచిరి.

4. క్రింది వానిలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్య వ్రాయండి.

   (అ) వనధి నన్నుమ్రింగ నోరు విచ్చినది

   (ఆ) నీదు త్యాగముల వడునె.

5. నమ్ముకున్న నేలలో వర్ణింపబడిన ఆధునాతనమైన మార్పులను వివరించండి.

6. 'మార్పు వెనక మనిషి' సారాశమును సంక్షిప్తముగా వివరించండి.

7. "బతుకాట" నవలలో స్త్రీ పాత్రలు.

8. "చెట్టు" ఖండిక సారాంశాన్ని సంక్షిప్తంగా వివరించండి.

[P.T.O.]

Scanned by CamScanner

## పార్ట్ – బి

అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

9. క్రింది వానిలో ఒక దానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయండి. (1 × 10 =

(అ) ఎక్కడి దుర్మదుండొ, తనకే నొనరించిన రత్నపూజనల్
దిక్కుల బారజల్లి, జగతీరుహ శాఖలు దమ్మికాడలున్
బెక్కులు గొంచి వచ్చి పయిబెట్టిన నూరకయుండే శంకరుం
డక్కట! యేమిసెప్పు! నవాహో! పగవారిని గూడెదైవమున్.

లేదా

(ఆ) అనిమిష భావ మీ సమయ మందు ఫలించెనటంచుఁగోరికల్
వెనుకొన బైన పైనపడివేతటకాపడి, యూర్వశీ విలా
సిని మొదలైన యచ్చరలు చెంతలఁ జేరి సహస్రదృక్ తనూ
జుని యొడలెల్లఁ గన్నులుగఁ జూచిరి మానసముల్ గరంగగన్.

10. (అ) సర్పము, ఏనుగును సాయుజ్యంను పొందిన విధమును వివరింపుము. (1 × 10 = 10

లేదా

(ఆ) సూర్యాస్తమయంను, చంద్రోదయంను ధూర్జటి వర్ణించిన విధమెట్టిది?

11. (అ) 'సుభద్రా పరిణయం'లో ఆచరించిన తెలుగువారి సంస్కృతీ సాంప్రదాయాలను తెలుపండి. (1 × 10 = 10

లేదా

(ఆ) చేమకూరి వేంకట కవి "ప్రతి పద్య చమత్కృతి" ని వివరింపుము.



Scanned by CamScanner

(1 × 10 = 10)

(అ) జాషువా "ఫిరదౌసి లేఖ" సారాంశంను వివరింపుము.

లేదా

(ఆ) "చెట్టు" గొప్పతనాన్ని గెడ్డాపు సత్యం ఏవిధంగా వర్ణించాడు.

3. (అ) "బతుకాట" నవలలో వెంకోజీ పాత్రను వివరింపుము. (1 × 10 = 10)

లేదా

(ఆ) "బతుకాట" నవల నామౌచిత్యాన్ని వివరించుము.

---



Scanned by CamScanner

mor

3-05

THREE YEAR B.A/B.Com/B.Com (Specialisation)/B.Sc./B.Sc.(Home Science)/ B.Music/B.Dance/B.A. (OL) DEGREE EXAMINATION — OCTOBER/NOVEMBER 2019.

CHOICE BASED CREDIT SYSTEM

THIRD SEMESTER

**Part-I (B) — Another Language -Telugu**

**Paper I — OLD AND MODERN POETRY, STORIES AND NOVEL**

*(w.e.f. 2016-17)*

Time : 3 hours

Max. Marks : 75

విభాగము – ఎ

ఈ క్రింది వాటిలో ఏవైనా **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

అందులో 3, 4 ప్రశ్నలకు ఒకదానిలో ఒక్కొక్కటి చొప్పున తప్పనిసరిగా సమాధానాలు వ్రాయండి.

(మార్కులు 5 × 5 = 25)

1. వామనునకు బలి చక్రవర్తి దానమిచ్చిన విధమును తెలపండి.

2. రాయల వారి విజయ వైభవమును తెలపండి.

3. ఈ క్రింది వాటిలో **ఒకదానికి** సందర్భ సహిత వ్యాఖ్య వ్రాయండి.

   (అ) మాట దిరుగ లేరు మానధనులు

   (ఆ) దేశ భాషలందు తెలుగు లెస్స

4. ఈ క్రింది వాటిలో **ఒకదానికి** సందర్భ సహిత వ్యాఖ్య వ్రాయండి.

   (అ) జీవ కారుణ్యమే మాకు జీవగఱ్ఱ

   (ఆ) ఆంధ్రుల యశోదుకూల సీతాంచలములు

5. నందుడు గౌతమునకు వివరించిన ప్రేమ సిద్ధాంతసారము ఏమి?

6. "నందనోద్యాన సౌందర్యము నెగబోయు" అను సీస పద్యములో రాయప్రోలు వారి వర్ణన.

7. వరుడు నాటకం – రచయిత మనోభావాలు.

8. "కృపాలతల్ మొలచు పాదు, ఆనంద నిష్యంది" ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి సమన్వయం చేయండి.

[P.T.O.]

Scanned by CamScanner

## విభాగము – బి

అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

(మార్కులు $5 \times 10 = 50$)

9. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయండి. $(1 \times 10 = 10)$

(అ) కారేరాజులు రాజ్యముల్ గలుగవే? గర్వోన్నతిం బొందరే
వారేరీ సిరి మూటగట్టుకొని పోవం జాలిరే? భూమిపై
బేరైనం గలదే శిబిప్రముఖులుం బ్రీతిన్ యశః కాములై
యీరే కోర్కులు వారలన్ మఱచిరే యి క్కాలమున్ భార్గవా!

లేదా

(ఆ) బలమద మత్తదుష్టపుర భంజనుడై పరిపాలితార్యుడై
యిలయినొంటియీశ్వరుడె యీశ్వరుడై జనియింప రూపటెన్
జలరుహనేత్రలం దొఱగి శైలవనంబుల భీతచిత్తులై
మెలగెడు శత్రు భూవరులు మేనులదాల్చిన మన్మథాంకముల్

10. (అ) బలి చక్రవర్తి గుణశీలములను, పాత్ర పోషణమును గురించి వ్రాయండి. $(1 \times 10 = 10)$

లేదా

(ఆ) రాయలవారి స్వప్నము నందు శ్రీరంగ నాయకుని అవతార దర్శనం మరియు సంభాషణ వర్ణింపుము.

11. (అ) ఆంధ్రాభిమాన కవిత్వ ప్రతీక ప్రభోదము సమర్థించండి. $(1 \times 10 = 10)$

లేదా

(ఆ) నందునకు గౌతముడు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి.

12. (అ) వరుడు నాటకం – సామాజిక స్థితిగతులు. $(1 \times 10 = 10)$

లేదా

(ఆ) వరుడు నాటకంలో ప్రధాన స్త్రీ పాత్రలు.

13. (అ) ఉత్పలమాల పద్య లక్షణాలను సోదాహరణంగా వివరింపుము. $(1 \times 10 = 10)$

లేదా

(ఆ) ఉపమా, ఉత్ప్రేక్ష అలంకారములను లక్ష్య లక్షణ సమన్వయముతో తెలపండి.



Scanned by CamScanner